షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు


VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

## దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

- హత్యాచార ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
- రాష్ట్రాల్లో వైద్య సేవలకు అంతరాయం
- ఓపీ సేవలు, అత్యవసరం కాని సర్జరీలు నిలిచిపోయాయి
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆందోళనకారులు డిమాండ్
- న్యాయం జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం



## 1.3 లక్షల మంది టెకీలపై వేటు!



- ఈ ఏడాది ఇప్పటి వరకు ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య ఇది
- ఐటీ రంగంలో ఆగని తొలగింపులు
- గత కొన్నాళ్లుగా కొనసాగుతున్న ఈ లేఆఫ్‌ల ట్రెండ్ ఇప్పట్లో నెమ్మదించేలా కనిపించడం లేదు.
- ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 397 కంపెనీల్లో 1,30,482 మంది ఉద్యోగాలు పోయాయి
- మరోవైపు పలు కంపెనీలు ఉద్యోగాల కోత బాటలో నడుస్తున్నాయి.




## సెబీ చీఫ్‌పై మరిన్ని ఆరోపణలు

- బెర్ముడా/మారిషస్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయని ఆమె బహిరంగంగా ఒప్పుకొన్నారు
- తన కన్సల్టింగ్ సంస్థల క్లయింట్ల వివరాలు వెల్లడించాలి
- మాధవి పురీ బచ్‌పై హిండెన్‌బర్గ్ మళ్లీ ఆరోపణలు

# పెట్టుబడులకు కొరియా సిద్ధం

- టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత ఆ దేశ పారిశ్రామికవేత్తలతో
- సీఎం రేవంత్ సమావేశంతెలంగాణలో హ్యుందయ్
- మెగా టెస్టింగ్ సెంటర్ విద్యుత్తు, గ్యాస్, బ్యాటరీల
- తయారీలో ఎల్ఎస్ కార్పొరేషన్.. అంతర్జాతీయ స్థాయిలో
- మౌలిక వసతులు సమకూర్చాం
- అన్నివిధాలా సహకరిస్తాం మా రాష్ట్రానికి రండి
- ప్రతినిధులతో సమావేశాల్లో ముఖ్యమంత్రి పిలుపు



హైదరాబాద్/వరంగల్

అమెరికా నుంచి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా పలువురు పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలను ఆకర్షించడంలో విజయవంతమైన సీఎం రేవంత్‌రెడ్డి.. దక్షిణ కొరియాలోనూ దానిని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించినా.. పరిశ్రమలు రాని వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో దక్షిణ కొరియా నుంచి పెట్టుబడులను సాధించగలిగారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, - మిగతా3లో

## హర్ ఘర్ తిరంగా.. మనందరి బాధ్యత!

- ప్రతి ఒక్కరూ ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి
- జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యతన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ లోని తన నివాసంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన కిషన్ రెడ్డి దంపతులు



## విపత్తు దృశ్యాలపై తేదీ, సమయం ఉండాలి!

ప్రైవేటు టీవీ న్యూస్ చానళ్లకు కేంద్రం ఆదేశం

ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాలు సంభవించినప్పుడు టీవీ చానళ్లు రోజుల తరబడి నిరంతర కవరేజీ ఇస్తుంటాయి

అనవసర గందరగోళం, భయాందోళనలు కలిగే అవకాశం ఉంది



## పెద్దాపూర్ ఘటనకు నిరసన గా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 12** విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసన గా వివి రావు పేట గ్రామంలో ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బిట్ల నరేష్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలు తల్లిదండ్రులను తీవ్ర మనో వేదనకు గురిచేస్తున్నాయి ఎంతో ఆశతో గురుకుల పాఠశాలలో చేరి విద్యార్థులు ప్రయోజకులు అవుతారని ఆశపడ్డ తల్లిదండ్రులకు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి విద్యార్థుల మరణాల తో తల్లిదండ్రులు తమ పిల్లలను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి విద్యార్థుల మరణాల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడి రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థుల కు అన్ని వసతులు కల్పించాలని ఇప్పటి వరకు మరణించిన విద్యార్థుల కుటుంబాలకు యాభై లక్షల రూపాయలు నగదు ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మాజీ సర్పంచ్ వేల్పుల గంగారెడ్డి మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్ జిల్లా టిఆర్ఎస్ నాయకులు మినుగు చంద్రశేఖర్ నాయకులు భాస్కర్ గంగాధర్ సాయన్న రాజేష్ రమేష్ నరేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## ఈ ఘటన భయానకమైనది


- సీఎం మమతా బెనర్జీకి ప్రియాంక గాంధీ విజ్ఞప్తి
- ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం
- పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది ఒక పెద్ద సమస్యగా మారింది
- దీనికి తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉంది
- తద్వారా మృతురాలి కుటుంబానికి, వైద్య సిబ్బందికి న్యాయం జరుగుతుంది

# మరోసారి ఆకర్ష.. ఆకర్ష!

- కాంగ్రెస్‌లోకి జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు
- సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన నుంచి తిరిగి రాగానే చేరికలు
- బీజేపీతో బీఆర్ఎస్ నేతలు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారంతో అప్రమత్తం
- కొందరు నాయకులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చే అవకాశం

హైదరాబాద్

బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బీజేపీతో టచ్‌లోకి వెళ్లారన్న వార్తల నేపథ్యంలో ఆపరేషన్ ఆకర్ష్‌కు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి పదును పెట్టనున్నారా? జీహెచ్ఎంసీ పరిధిలోని అరడజను మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారా? ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న సీఎం.. హైదరాబాద్‌కు తిరిగి రాగానే మరో - మిగతా3లో



# నత్త నడకన రైల్వే అండర్ పాస్ పనులు

**అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని రైల్వే గేట్ అండర్ పాస్ పనులు నత్తనడకన సాగుతున్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ రైల్వే అండర్ పాస్ పనుల ఆలస్యం వలన పోచమ్మ వీధి రంగనాయక కాలనీ రాం శివాజీ నగర్ భరత్ నగర్ తదితర కాలనీల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు ప్రారంభించి మధ్యలో వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎనిమిది నెలల పాలన గడిచినప్పటికీ అండర్ పాస్ పనుల్లో పురోగతి లేదని మండిపడ్డారు. ఎన్నికలలో ఓట్ల కోసం మాత్రమే హామీలు జల్లి కాలం గడుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పటికీ ప్రజల ఇబ్బందులు మాత్రం అలాగే ఉండిపోవడం బాధాకరం అని అన్నారు . గత ఆరు సంవత్సరాల నుండి పనులను సాగదీయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీ లు వెంటనే అమలు చేస్తామని ప్రకటించి కేవలం మహాలక్ష్మి ప్రయాణ పథకం మాత్రమే అమలవుతుందని ఆరోపించారు. జాబ్ క్యాలెండరు విడుదల చేసినప్పటికీ అందులో ఎలాంటి నోటిఫికేషన్ చూపలేదని పేర్కొన్నారు. రేషన్ కార్డు కొరకు కొన్ని ఏండ్ల క్రితం నుండి ప్రజలు ఎదురు చూస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఆలేరు పట్టణంలోని ఎస్ బి ఐ బ్యాంక్ బ్రాంచి ముందు పార్కింగ్ లేక ఖాతాదారులకు ఇక్కట్లు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి సరైన పార్కింగ్ సదుపాయం లేక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకు ఖాతాదారులు రోడ్డుపైన బ్యాంకు ముందు పార్కింగ్ చేయడంతో పాదాచారులతో పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు ఎక్కడ నిలపాలో తెలియడం లేదని దీంతో రోడ్డు పైన పార్కింగ్ చేయటం వలన పోలీసులు చలానాలు వేసి ముక్కు పిండి పెనాల్టీ లు వసూలు చేస్తున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చొరవ తీసుకుని వాహనాలకు పార్కింగ్ ఉండేటట్లుగా చూడాలని అది సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయంగా పార్కింగ్ అనుకూలంగా ఉన్న చోటుకు బ్యాంకు బ్రాంచ్ ను తరలిస్తే బాగుంటుందని ఖాతాదారులు అభిప్రాయపడుతున్నారు.

## భారత స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 13**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ వార్షికోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండా ను ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి లు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం గా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహా నగరంలో భగత్ సింగ్ రాజ్ గుర్ సుఖ్ దేవ్ ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబృద్దీన్ బాసు ,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన ఆవిర్భవించిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బానిస చెర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని భారత మాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్య,కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూబిపోరాడుతాం - చదువుకై పోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం 18 సంవత్సరాలకు ఓటుహక్కు ఉద్యమం మలిదశ తెలంగాణ పోరాటంలో హాస్టళ్ల సమస్యలపై విద్యబివ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఏఐఎస్ఎఫ్ కె దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఇసాక్ అశోక్ ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 12 :** మల్లాపూర్ మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ గా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఒకే ఒక్కసారి బీసీలకు సర్పంచ్ గా అవకాశం కల్పించారు. అధిక శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మళ్లీ ఎప్పుడు కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ప్రతిసారి జనరల్ రిజర్వేషన్ రావడంతో అధిక సంఖ్యలో ఉన్న బీసీలు చాలా వెనుకబడి పోతున్నారని 54 శాతం ఉన్న బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ వచ్చేలా చూడాలని తహసీల్దార్ వీర్ సింగ్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొరపు గంగారాజం బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్ అందె దేవరాజం బెజ్జారపు సంతోష్ తదితరులు ఉన్నారు.

## మామిడాల రమేష్ కుటుంబానికి స్నేహ యూత్ అసోసియేషన్ బియ్యం అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ 1987-88 ఎస్ఎస్సీ క్లాస్మేట్ ఆధ్వర్యంలో తోటి బాల్య మిత్రుడు మామిడాల రమేష్ అకాల మరణించడంతో అతని కుటుంబ సభ్యులైన భార్య రజిత కుమారులు భరత్ సంపత్ లకు 50 కిలోల బియ్యాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విశ్వనాథం గౌడ్ ప్రధాన కార్యదర్శి గడ్డం సిద్ధులు మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య మామిడాల అశోక్ కార్యవర్గ సభ్యులు పరుష బంగారయ్య గంధమల్ల ఆంజనేయులు గుండె యాదగిరి మామిడాల గణేష్ మామిడాల మధు విట్టల్ భాను తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాసారపు శేఖర్ గౌడ్ ను సన్మానించిన ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సీఐ ఎస్సైలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి ఆగస్టు 12:** నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ స్టేట్ చైర్మన్ గా ఇటీవలే నియామకం అయిన సందర్భంగా కాసారపు శేఖర్ గౌడ్ చేస్తున్న వివిధ సామాజిక అవినీతి నిర్మూలన ప్రజా ప్రయోజనార్థం పలు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని సమాజానికి సేవ చేసిన కార్యక్రమాలను మెచ్చుకుని మెట్ పల్లి లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మణ్ కుమార్ లు కాసారపు శేఖర్ గౌడ్ ను సన్మానించారు. అలాగే గీత కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న ఐడెంటిటి కార్డుల గురించి ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులతో మాట్లాడి అలాగే ప్రొహిబిషన్% డ%ఎక్సైజ్ మంత్రి గీత కార్మికుల ఐడెంటిటి కార్డు లకు సంబంధించిన లెటర్ ను ఇవ్వడం జరిగింది. ఎస్సై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గీత కార్మికులకు సంబంధించిన ఐడెంటిటీ కార్డు లు త్వరగా వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిలివేరి శ్రీనివాస్ గౌడ్ మధు ముని రాజ్ గౌడ్ వివేక్ గౌడ్ ప్రభాకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధురాలు లక్ష్మి నేటి తరానికి ఆదర్శనీయం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 12:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధురాలు లక్ష్మి త్యాగం నేటి తరానికి ఆదర్శనీయమని ఆలేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ చంద్ర శేఖర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన మంత్రి లక్ష్మి కిష్టయ్య(93)ను స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్మరించుకుంటూ స్థానిక ఎస్బిఐ లో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమెను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశభక్తిని అలవర్చుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆమె తమ బ్యాంక్ ఖాతాదారు కావడం తమ అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ యాకుబ్ మంత్రి దేవేందర్ సన్నీ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాదేవ్ పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో పలు భూ సమస్యలపై 50 దరఖాస్తులు వివిధ గ్రామాల నుండి వచ్చాయని డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ తెలియజేశారు ప్రతి సోమవారం జరిగే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు

## దేశంలో ఆర్థిక అరాచకాన్ని ప్రేరేపిస్తున్న రాహుల్ గాంధీ : రవిశంకర్ ప్రసాద్

హిండెన్‌బర్గ్ లేటెస్ట్ రిపోర్ట్‌పై కాషాయ పాలకులే లక్ష్యంగా విమర్శల దాడి చేపట్టిన కాంగ్రెస్ తీరును బీజేపీ ఎండగట్టింది. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ భారత స్టాక్ మార్కెట్ల సమగ్రతను ప్రశ్నిస్తూ దేశంలో ఆర్థిక అరాచకాన్ని ప్రేరేపిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ హిండెన్‌బర్గ్ నివేదిక శనివారం వచ్చిందని, ఆదివారం దీనిపై గందరగోళం చెలరేగితే సోమవారం క్యాపిటల్ మార్కెట్‌లో అస్థిరత నెలకొంటుందని వ్యాఖ్యానించారు. అదానీ విదేశ ఫండ్లలో సెబీ చీఫ్ మాధవి పురి బుచ్ ఆమె భర్తకు వాటాలున్నాయని హిండెన్‌బర్గ్ తాజా నివేదికలో వెల్లడించడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నివేదికలో ఆరోపణలు నిరాధారమైనవని మాధవి పురి బుచ్ తోసిపుచ్చారు. అయితే ఈ వ్యవహారంపై కేంద్రాన్ని నిలదీసిన విపక్షాలు జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తునకు డిమాండ్ చేశాయి. ఇక ఈ నివేదిక వెల్లడించిన సమయాన్ని పరిశీలిస్తే ఏదో జరుగుతున్నదని అర్ధమవుతుందని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. జులైలో సెబీ నుంచి హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు జారీ అయింది. ఈ నోటీసుకు బదులివ్వాల్సింది పోయి హిండెన్‌బర్గ్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టారు. దీనిపై సెబీ, సెబీ చీఫ్ స్పందించారని తెలిపారు. హిండెన్‌బర్గ్‌లో అమెరికన్ బిలియనీర్ జార్జ్ సొరోస్ కీలక ఇన్వెస్టర్ కావడంతో ఇందులో భారీ కుట్రకు తెరలేపారనే అనుమానాలున్నాయని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ విపరీతమైన ద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారని ఆయన అన్నారు.

## రాక్షసి పీడ వదిలింది



**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్‌కు పట్టిన రాక్షసి పీడా వదిలిందని కొన్ని రోజుల క్రితం దేశం వదిలి పారిపోయిన గత ప్రభుత్వాధినేత హసీనాను అభివర్ణిస్తూ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారధి మహమ్మద్ యూనస్ అన్నారు. బంగ్లాదేశ్‌లో విద్యార్థులు చేసిన ఉద్యమాన్ని తాను గౌరవిస్తున్నానని, వారు చెప్పినందువల్లే తాను ప్రభుత్వ తాత్కాలిక సారధిగా బాధ్యతలు స్వీకరించానని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోకుండా తాను సారథ్యం వహిస్తున్న తాత్కాలిక ప్రభుత్వం పనిచేస్తుందని యూనస్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారధిగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ యూనసకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ నివసిస్తున్న హిందువులు, ఇతర మైనారిటీల భద్రతకు ఢోకా లేకుండా చూడాలని కోరారు. బంగ్లాదేశ్ అభివృద్ధికి భారత్ అన్ని రకాలుగా సహకరిస్తుందని మోదీ హామీ ఇచ్చారు.

## ఓఎస్‌లో లోపాలు గుర్తిస్తే మిలియన్ డాలర్లు

### ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శామ్‌సంగ్




**న్యూఢిల్లీ:** ఎవరికీ అన్యాయం చేయకుండా మిలియనీర్ కావాలనుకుంటున్నారా? ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ సరికొత్త బౌంటీ ఆఫర్ మీ కోసమే. మీరు చేయాల్సిందల్లా దాని ఆపరేటింగ్ సిస్టం (ఓఎస్)లోని అతిపెద్ద సమస్యను కనిపెట్టడమే. ఈ పనిని విజయవంతంగా చేస్తే మిలియన్ డాలర్లు మీ సొంతమవుతాయి. మొబైల్ సెక్యూరిటీ ప్రోగ్రాంలో భాగంగా శాంసంగ్ ఈ ఆఫర్‌ను ప్రకటించింది. డేటాను వెలికి తీయడం, పరికరాలను అన్‌లాక్ చేయడం, అనధికారిక అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయడం వంటి భద్రతాపరమైన లోపాలతోపాటు ఓఎస్ దుర్బలత్వానికి సంబంధించిన సమస్యలను గుర్తించిన వారికి ఈ రివార్డు ఇవ్వనున్నట్టు శాంసంగ్ తెలిపింది. కనిపెట్టిన లోపం తీవ్రత ఆధారంగా రివార్డు ఉంటుంది. శాంసంగ్ హార్ట్‌వేర్ సెక్యూరిటీ సిస్టంలోని సరికొత్త నాక్స్ వాల్ట్ విజయవంతంగా హ్యాక్ చేయడం, రిమోట్ కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేయడం ద్వారా టాప్ ప్రైజ్ అయిన మిలియన్ డాలర్లు సొంతం చేసుకోవచ్చు. అలాగే, అన్‌లాక్ చేయడం, డేటాను దొంగిలించడం, గెలాక్సీ స్టోర్ నుంచి కాకుండా ఇతర సోర్సుల నుంచి యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం వంటి వాటికి కూడా అవార్డులు ప్రకటించింది.

## విపత్తు దృశ్యాలపై తేదీ, సమయం ఉండాలి!

న్యూఢిల్లీ ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాల దృశ్యాలను ప్రసారం చేసేటప్పుడు వాటిపై తేదీ, సమయానికి సంబంధించిన స్టాంపు ప్రసారమయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు టీవీ న్యూస్ చానళ్లను ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర సమాచార ప్రసార శాఖ సోమవారం ఒక సూచన జారీ చేసింది. ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాలు సంభవించినప్పుడు టీవీ చానళ్లు రోజుల తరబడి నిరంతర కవరేజీ ఇస్తుంటాయని, అయితే, తొలిరోజు దృశ్యాలను ఫుటేజ్‌లో చూపిస్తూనే ఉండటం వల్ల వీక్షకులకు అనవసర గందరగోళం, భయాందోళనలు కలిగే అవకాశం ఉందని తెలిపింది. ‘అందువల్ల వీక్షకులను అనవసరపు అపార్థాలకు గురిచేయకుండా నివారించేందుకు అలాంటి దృశ్యాలను ప్రసారం చేసేటప్పుడు ఫుటేజీ పైభాగంలో తేదీ, సమయం స్టాంపును ప్రముఖంగా ప్రదర్శించాలని అన్ని ప్రైవేటు శాటిలైట్ టీవీ చానళ్లకు సూచిస్తున్నాం’ అని స్పష్టం చేసింది. ఈ సూచన పాటించడం వల్ల వాస్తవంగా ఏరోజు దృశ్యాలను ప్రసారం చేస్తున్నారో వీక్షకులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపింది. కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఇటీవల కొండచరియలు విరిగిపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను టీవీ చానళ్లు విస్తృతంగా ప్రసారం చేసిన నేపథ్యంలో కేంద్రం నుంచి తాజా సూచన వెలువడింది.

## నూర్ బాషా సంఘం అధ్యక్షుడికి సన్మానం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 12 :** నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా సోమవారం టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు తన నివాసంలో రబ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్ టీ పీసీసీ ఫిషర్ మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మల్లాపూర్ మండల సేవాదళ్ అధ్యక్షులు యండి నాసర్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నా రెడ్డి జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సింగారపు అశోక్ ఇబ్రహీంపట్నం మండల ఫిషర్ మాన్ అధ్యక్షులు మగ్గిడి నందం కల్లెడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి యండి జాఫర్ రవి కొడిమ్యాల నిఖిల్ గోపిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఘటన భయానకమైనది

**న్యూఢిల్లీ :** కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఘటన భయానకమైనదన్నారు. అలాగే హృదయవిదారకమైన సంఘటనగా ఆమె అభివర్ణించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి.. నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా మమతా ప్రభుత్వానికి ప్రియాంక గాంధీ విజ్ఞప్తి చేశారు. తద్వారా మృతురాలి కుటుంబానికి, వైద్య సిబ్బందికి న్యాయం జరుగుతుందని ఆమె ఆకాంక్షించారు. పని ప్రదేశంలో మహిళల భద్రత అనేది ఒక పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనికి తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

**వెల్లువెత్తిన విమర్శలు..**

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ ఆసుపత్రిలో ఈ తరహా ఘటన చోటు చేసుకోవడంతో.. సర్వత్ర విమర్శలు అయితే వెల్లువెత్తుతున్నాయి. ఆ క్రమంలో దేశవ్యాప్తంగా వైద్య సిబ్బంది నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విధితమే. సంచలనం రేపిన ఈ ఘటనపై సీబీఐతో విచారణ జరిపించాలని ఇప్పటికే బీజేపీ డిమాండ్ చేస్తుంది. దీనికి



బెంగాల్‌లోని వామపక్ష పార్టీలు సైతం గొంతు కలిపాయి.

**అత్యాచార రాజధానిగా..**

మరోవైపు ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు భాగస్వామ్యులుగా ఉన్నాయి. అలాంటి వేళ ఈ ఘటనపై సమ్మెకు దిగిన వైద్య సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. అంతేకాదు.. సమ్మెలో సైతం ఆ పార్టీ శ్రేణులు పాల్గొనడం విశేషం. బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించాయనేందుకు ఈ ఘటన సూచిస్తుందని ఆ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజిన్ చౌదరి స్పష్టం చేశారు. గత కొద్ది కాలంగా పశ్చిమ బెంగాల్ ప్రతిష్ట మసకబారిందన్నారు. ఆ క్రమంలో కోల్‌కతా అత్యాచార రాజధానిగా మారిందన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసు సీబీఐకి అప్పగించలన్నారు.

**బాధిత కుటుంబానికి సీఎం పరామర్శ...**

ఈ రోజు బాధిత కుటుంబాన్ని సీఎం మమతా బెనర్జీ పరామర్శించనున్నారు. అదీకాక ఈ కేసును ఆదివారం లోపు ఛేదించాలని బెంగాల్ పోలీసులకు సీఎం మమతా బెనర్జీ అల్టిమేటం జారీ చేశారు. అలా కాకుంటే సీబీఐ దర్యాప్తునకు తమ ప్రభుత్వం సిఫార్స్ చేస్తుందని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసే అవకాశముంది.

**నిందితుడు ఒక్కడు కాదు...**

శుక్రవారం తెల్లవారుజామున ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైనీ వైద్యురాలపై హత్యాచారం చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో మరింత మంది నిందితులు ఉన్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు సైతం ఆరోపిస్తున్నారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**కోల్‌కతా/న్యూఢిల్లీ, :** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారానికి నిరసనగా ది ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఫోర్డా) ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానల రెసిడెంట్ డాక్టర్లు సోమవారం ఢిల్లీతో సహ దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో పలు రాష్ట్రాల్లోని దవాఖానల్లో పలు వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ఓపీ సేవలు, అత్యవసరం కాని సర్జరీలు నిలిచిపోయాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఢిల్లీలోని ఎయిమ్స్, ఆర్‌ఎంఎల్ ఇతర ప్రభుత్వ దవాఖానల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. జూనియర్ డాక్టర్ల విధుల బహిష్కరణతో పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా దవాఖానల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. తమ సహచర వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జి చేత నిష్పాక్షిక




దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధితురాలి పోస్టుమార్టం నివేదికతోపాటు హత్యాచారం జరిగిన మెడికల్ కాలేజీ సెమినార్ హాల్ సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని దవాఖానల్లో వైద్యుల భద్రతకు కేంద్రం ప్రొటోకాల్ విడుదల చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది.

**ఆదివారానికి పరిష్కరించకుంటే సీబీఐకి**

వచ్చే ఆదివారం నాటికి పోలీసులు కేసును పరిష్కరించలేకుంటే కేసును సీబీఐకి బదిలీ చేస్తామని సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. సోమవారం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. నిందితులకు మరణశిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాగా, బాధితురాలు ఆత్మహత్య చేసుకుని మరణించిందని తొలుత దవాఖాన అసిస్టెంట్ సూపరింటెండెంట్ బాధితురాలి కుటుంబానికి ఫోన్ చేసి తెలిపినట్టు తెలిసింది. దీంతో అతడిని పోలీసులు విచారణకు పిలిచారు.

**నీకు కూడా అలాగే జరుగుతుంది..**

కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌కు ఏం జరిగిందో నీకూ అదే జరుగుతుందని శుక్రవారం రాత్రి బెంగాల్‌లోని పుర్బ బర్ధమాన్ జిల్లాలో ఓ పౌర వలంటీర్ ఓ ప్రభుత్వ దవాఖాన వైద్యురాలిని బెదిరించడం సంచలనంగా మారింది.

# సెబీ చీఫ్‌పై మరిన్ని ఆరోపణలు

**న్యూఢిల్లీ :** తమ ఆరోపణలు ఖండిస్తూ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురీ బచ్, ఆమె భర్త ధావన్ చేసిన సంయుక్త ప్రకటన పలు కొత్త సంక్లిష్ట ప్రశ్నలు లేవనెత్తుతున్నదని అమెరికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ పేర్కొన్నది. మాధవి బచ్ స్పందన ద్వారా అనామక బెర్ముడా/మారిషస్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్న విషయాన్ని బహిరంగంగా ధ్రువీకరిస్తున్నారని పేర్కొన్నది. హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారమని, సెబీ విశ్వసనీయతను దెబ్బతీయడంతోపాటు వ్యక్తిత్వ హననానికి ప్రయత్నిస్తున్నట్టు ఉన్నాయని సెబీ చీఫ్ మాధవి బచ్ ఆదివారం ప్రకటన విడుదల చేసిన కొద్ది గంటల తర్వాతనే హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో వరుసగా పలు పోస్టులు పెట్టింది. వారి స్పందనలో పలు ముఖ్యమైన అంగీకారాలు ఉండటంతోపాటు కొత్త ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని పేర్కొన్నది. బెర్ముడా/మారిషస్ ఫండ్స్‌లో పెట్టుబడులను తన భర్త చిన్ననాటి స్నేహితుడు నడుపుతున్నాడని ఆమె ధ్రువీకరించారని, ఆయన ఆ సమయంలో అదానీ గ్రూపు లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారని వెల్లడించింది. భారత్‌తో పాటు సింగపూర్‌లోని ఆమె కన్సల్టింగ్ సంస్థలు డీల్ చేస్తున్న క్లయింట్ల వివరాలను స్పష్టంగా వెల్లడించాలని హిండెన్‌బర్గ్ పేర్కొన్నది. 2024, మార్చి 31 నాటికి తాజా షేర్ హెూల్డింగ్ లిస్టు ప్రకారం 2017లో తాను సెబీ సభ్యురాలిగా అయిన తర్వాత తన భర్త 2019లో టేకోవర్ చేసిన అగోరా అడ్వైజరీ




లిమిటెడ్(ఇండియా)లో 99% మాధవి బచ్ పేరుపైనే ఉన్నాయని, ప్రస్తుతం ఈ సంస్థ యాక్టివ్‌గానే ఉన్నదని, లక్షల రూపాయల మేర కన్సల్టింగ్ ఆదాయం పొందుతున్నదని హిండెన్‌బర్గ్ తెలిపింది. అగోరా పార్ట్నర్స్ సింగపూర్‌లో 2022, మార్చి 16 వరకు 100% షేర్ హెూల్డర్‌గా ఆమె ఉన్నారని పేర్కొన్నది. సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన రెండు వారాల తర్వాతనే తన షేర్లను భర్త పేరుపై బదిలీ చేశారని వెల్లడించింది. సెబీ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు మాధవి బచ్ తన భర్త పేరుపై ఏ ఇతర వ్యాపారాల్లో ఉన్నారనే ప్రశ్నలు వస్తున్నాయని హిండెన్‌బర్గ్ పేర్కొన్నది.

**జేపీసీ వేయకుంటే దేశవ్యాప్త ఆందోళనలు**

సెబీ చీఫ్‌పై ఆరోపణలు తీవ్రమైన అంశమని, జేపీసీ దర్యాప్తునకు కేంద్రం అంగీకరించకుంటే దేశవ్యాప్త ఆందోళనలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హెచ్చరించారు. అదానీ గ్రూపునకు ప్రధాని మోదీ సహకరిస్తున్నారని ఆరోపించారు. మోదీ సర్కార్ చెప్పే ‘అమృత్‌కాల్’లో ఏ సంస్థ కూడా పవిత్రంగా లేకుండా పోయిందని జైరాం రమేశ్ విమర్శించారు. అదానీ గ్రూపు ఆర్థిక అవకతవలపై దర్యాప్తు విషయంలో సెబీ రాజీపడినట్టు కనిపిస్తున్న క్రమంలో దర్యాప్తును సీబీఐ లేదా సిట్‌కు అప్పగించాలన్నారు. సెబీ సమగ్రతను పునరుద్ధరించేందుకు చైర్‌పర్సన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చే యత్నాలు**

జేపీసీ వేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ తిరస్కరించారు. భారత ఆర్థిక వ్యవస్థ బలహీనపడాలని, స్టాక్ మార్కెట్ పడిపోవాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని ఆరోపించారు. పెద్ద కుట్రలోనే భాగంగా హిండెన్‌బర్గ్ ఆరోపణలు, విపక్షాలు విమర్శలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, మోదీ సర్కార్‌ను అస్థిరపరిచే ప్రయత్నాల వెనుక హిండెన్‌బర్గ్‌లో ఇన్వెస్టర్‌గా ఉన్న బిలియనీర్ జార్జి సోరోస్ ఉన్నారని ఆరోపించారు.

# 1.3 లక్షల మంది టెకీలపై వేటు!

**న్యూఢిల్లీ :** టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగుల తొలగింపుల పర్వం కొనసాగుతున్నది. ఈ ఏడాది ఇప్పటి వరకు 1,30,000 మందికి పైగా ఐటీ ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. గత కొన్నాళ్లుగా కొనసాగుతున్న ఈ లేఆఫ్‌ల ట్రెండ్ ఇప్పట్లో నెమ్మదించేలా కనిపించడం లేదు. ఆర్థికపరమైన సవాళ్లు, పోటీ ఒత్తిళ్లతో పాటు కొత్త మార్కెట్ మార్పులను అనుసరించాల్సి రావడం వంటివి ఉద్యోగుల తొలగింపునకు ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. లేఆఫ్స్. ఎఫ్‌వైఐ డాటా ప్రకారం ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 397 కంపెనీల్లో 1,30,482 మంది ఉద్యోగాలు పోయాయి. మరోవైపు పలు కంపెనీలు ఉద్యోగాల కోత బాటలో నడుస్తున్నాయి. మరో రౌండ్ లేఆఫ్‌లకు సిస్కో కంపెనీ సిద్ధమవుతున్నట్టు నివేదికలు వస్తున్నాయి. ఈ ఏడాది మొదట్లో చేపట్టిన 4 వేల ఉద్యోగాల కంటే ఈ దఫా అధికంగా కోతలు ఉండే అవకాశం ఉన్నదని రాయిటర్స్ నివేదించింది. సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి అధిక వృద్ధి ఉండే రంగాలపై దృష్టి సారించే వ్యూహంలో భాగంగా సిస్కో ఈ చర్య చేపడుతున్నట్టు




తెలిసింది. జూలైలో ఉద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించుకొనే ప్లాన్‌ను చిప్ తయారీ సంస్థ ఇంటెల్ ప్రకటించింది. 2025 నాటికి కంపెనీ స్థిరత్వం సాధించేందుకు వ్యయ తగ్గింపులో భాగంగా ప్రస్తుతం కంపెనీలో ఉన్న శ్రామిక శక్తిలో 15 శాతానికి పైగా అంటే 15,000 మంది పైగా ఉద్యోగులను ఇంటికి పంపే యోచనలో ఉన్నట్టు సమాచారం.

**భారతీయ కంపెనీల్లోనూ..**

మైక్రోసాఫ్ట్‌లో గత రెండు నెలల కాలంలో నిశ్శబ్దంగా దాదాపు వెయ్యి మందిని తొలగించినట్టు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అన్‌అకాడమీ, వేకూల్ వంటి భారత కంపెనీలు లేఫ్‌ల బాటలో పయనిస్తున్నాయి. ఉద్యోగుల తగ్గింపునకు సంబంధించి ఆయా సంస్థలు ఇప్పటికే ప్రకటనలు చేశాయి. అన్‌అకాడమీ 250 మందిని, వేకూల్ 200 మందిని తొలగించనున్నట్టు ప్రకటించాయి. మరోవైపు ఐటీ ఇండస్ట్రీతో పాటు ఇతర రంగాల్లోనూ ఈ ట్రెండ్ కొనసాగుతున్నది. భారత్‌లోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో దాదాపు 42,000 ఉద్యోగులకు ఉద్వాసన పలికారు.

## ముత్యం పేట రాఘవ పేట గ్రామాల్లో వడ్ల కొనుగోలు పై వచ్చిన కమిషన్ ఎంతా?

వివరాలు తెలపాలని ఫ్యాక్స్ సీఈఓ కు వినతి పత్రం ఇస్తున్న రైతులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 12 :**ఈ సంవత్సరం రబీ సీజన్ లో కొనుగోలు చేసిన వరిధాన్య పై వచ్చిన కమిషన్ ఎంతా ఫర్టిలైజర్ సీడ్స్ పై వచ్చిన కమిషన్ ఎంతా అని ఫ్యాక్స్ గోదాం నిర్మించిన దానికి వచ్చిన నిధులు వాటి ఖర్చులకు సంబంధించిన జమా ఖర్చుల వివరాలు అన్ని రాతపూర్వకంగా మాకు తెలుపాలని మల్లాపూర్ మండలంలోని ముత్యం పేట రాఘవ పేట గ్రామాల రైతులు సోమవారం రోజున సీఈఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజేష్ రమేష్ శేఖర్ అశోక్ తదితరులు ఉన్నారు.

## భార్య భర్త ల గొడవకు బలైపోయిన ఏఎస్సై ఆంజనేయులు హెడ్ కానిస్టేబుల్ అశోక్ లపై వేటు..

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఆగస్టు 12:** మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో మహిళను లాఠీ తో కొట్టిన ఏఎస్సై ఆంజనేయులు మహిళ పై చేయి చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్ లపై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఆదివారం ఇద్దరినీ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేస్తూ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఇద్దరు భార్యాభర్తలు గొడవపడి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. స్టేషన్ ఆవరణలో మళ్లీ ఆ దంపతులు గొడవకు దిగడంతో ఏఎస్సై ఆంజనేయులు లాఠీ తో కొట్టగా హెడ్ కానిస్టేబుల్ అశోక్ చేయి చేసుకున్నారు. దీన్ని బయటి నుంచి ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయ్యింది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు. డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు విచారణ జరిపి ఎస్పీ అశోక్ కుమార్ కు రిపోర్ట్ ఇవ్వడంతో ఏఎస్సై ఆంజనేయులు హెడ్ కానిస్టేబుల్ అశోక్ ను హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేశారు

## మేడిపల్లి లో ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కలెక్టర్ కు ప్రజావాణి లో వినతి పత్రం.

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 12:** మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వినతి పత్రాన్ని అందజేశారు .



ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ లో సర్వే నెం- 63/26-33 సర్వే.నెం- 3, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ షెడ్లు ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని బోడుప్పల్ కార్పొరేషన్ లో అక్రమ సెల్లార్ లు అక్రమ షెడ్లు వక్ఫ్ బోర్డ్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని ఈ నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు
జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 12:** కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి నక్క శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని గదులతో పాటు ఆవరణ మొత్తం కూడా క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలకు తగిన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఇంజనీరింగ్ డివిజనల్ అధికారి హుసేన్ శశి ఎంపిఓ మహేశ్వర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి స్థానిక మాజీ మండల పరిషత్ సభ్యుడు శంకరయ్య నల్ల బాపు రెడ్డి అంతడుపుల నర్సయ్య పన్నాల అంజిరెడి కాస సంజీవ్ రాజేష్ అశోక్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు ఆత్మీయ సన్మానం







**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగస్టు 12**

టేక్మాల్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న మండల పరిషత్ పర్యవేక్షకులు విష్ణు వర్ధన్ పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లగా సోమవారం వారిని తాజా మాజీ ఎంపీపీ చింత స్వప్న రవి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప టేక్మాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయి కోటి సుప్రజా భాస్కర్ స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని ఇక్కడ ఉద్యోగం చేసిన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి వారు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఉద్యోగులు చేసిన సేవలను ప్రజాప్రతినిధులు కొనియాడారు ఈకార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో రియాజ్ దీన్ ఇరిగేషన్ శాఖ ఏఈ ప్రణిత వ్యవసాయ అధికారి రాంప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప టేక్మాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయి కోటీ సుప్రజా భాస్కర్ నాయకులు ఎం ఏ సలీం చింతా రవి పాపయ్య షేక్ మజార్ నారాయణ రెడ్డి రమ్మజా నాయక్ మోహన్ నాయక్ హనుమంతు సురేందర్ రెడ్డి సాయి రెడ్డి అధికారులు ఎపివో పౌల్ యూసుఫ్ రాములు హరి సింగ్ నాయక్ సంతోష్ మహిపాల్ రెడ్డి లక్ష్మన్ టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రాకేష్ పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సమావేశంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ తీర్మానాన్ని తక్షణమే ప్రకటించాలి !

నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ కు వేయి కోట్లు కేటాయించాలి !

నాయి బ్రాహ్మణ సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరేందర్ డిమాండ్..!

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగస్టు 12 :** పదహారు బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను విస్మరించడం దురదృష్టకరమని ఆ సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పదేళ్ల పాలనలో నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 250 కోట్లు చొప్పున రెండు దశల్లో ప్రకటించి దశల వారిగా ఫెడరేషన్ ను సొసైటీల ద్వార కొందరికి వ్యక్తిగతంగా యాభై వేల చొప్పున కొందరికి ఇచ్చారని వందల మంది గ్రామీణ క్షౌరవృత్తి వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇపించ్చారని తర్వాత ప్రవేశపెట్టిన బిసి బందు పథకంలో భాగంగా కూడా కొద్ది మందికి ఇచ్చారని
అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే కోవలో నాయి బ్రాహ్మణులకు పలు సంక్షేమ ఫలాలను అందించాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫెడరేషన్ ను కార్పోరేషన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట విస్మరిస్తే భారీ మూల్యం



చెల్లించుకోవాల్సి వస్తుందని యాద నరేందర్ హెచ్చరించారు.

ఇప్పటికే గత ఎనిమిది నెలల నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అనేకమంది ఎమ్మెల్యే లు నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచనలిస్తున్నా క్యాబినెట్ మంత్రివర్గం సభ్యులకు చీమ కుట్టినట్లు గా లేదని తక్షణమే నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి నాయి బ్రాహ్మణుడి నే కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని అలాగే ముప్పై మూడు జిల్లాల నుండి నాయి బ్రాహ్మణులను డైరెక్టర్లు గా నియమించి నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి వేయి కోట్లు కేటాయించి కార్పొరేషన్ ను సజావుగా సాగేలా చూడాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు ఉందని సిద్ధిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొత్వాల్ యాద నరేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రి వర్గం ప్రకటించిన ఫెడరేషన్ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న నిర్ణయం లో నాయి బ్రాహ్మణులను విస్మరించిందని ఇప్పటికైన త్వరలో జరగబోయే తెలంగాణ కేబినెట్ సమావేశంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని చేర్చి తక్షణమే ఏర్పాటు చేయాలని దానికి పాలక వర్గాన్ని నియమించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యాద నరేందర్ డిమాండ్ అన్నారు.


# హరహర శివ శంభో శంకర అంటూ మారు మ్రోగిన కనక సోమేశ్వర కొండ



శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా కొండపైకి అధికంగా తరలి వచ్చిన భక్తులు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమకూర్చిన ఆలయ కమిటీ సభ్యులు

కనుక సోమేశ్వర కొండ కింద మహా అన్నదాన దాతగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 12:** శ్రావణ మాసం రెండో సోమవారం శివ శివ హర హర శంభో శంకర అంటూ భక్తులతో కనక సోమేశ్వర కొండ మారు మోగింది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం మొదలు కావడంతో సోమవారం రోజున భక్తులు కొండపైన అతి పురాతనమైన శివాలయాన్ని దర్శించుకొని బెల్లం అన్నం వండి వరద పాశం పోసి మొక్కు చెల్లించుకుని కోనేరులో నీరు తీసుకెళ్లి పంట పొలాల్లో చల్లుకుంటే పంటలు బాగా పండుతాయని అందరి నమ్మకం. ఈ రెండో సోమవారం భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారనీ ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసం రెండో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వరద పాశం పోసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని దేవాలయ కమిటీ అధ్యక్షులు సంఘ చిన్న రాజన్న తెలిపారు. శ్రావణమాసంలో నాలుగు సోమవారాల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. కొండ ఎక్కి వచ్చిన భక్తులకు కొండ కింద ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ఈ సోమవారం భక్తులు అధిక సంఖ్యలో రావడం వలన మహా అన్నదాన దాతగా ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి అన్నదాన దాతగా నిలిచారు వారికి కమిటీ సభ్యులు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో దాడులకు నిరసన గా నేడు జగిత్యాల పట్టణ బందు కు పిలుపు నిచ్చిన హిందూ సంఘాల ఐక్యవేదిక



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగస్టు 12 :** బంగ్లాదేశ్ లో హిందువుల పై హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులలో మరణించిన హిందువులకు నివాళులు అర్పిస్తూ బంగ్లా హిందువులకు మద్దతుగా నేడు హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ బందు కు పిలుపు నిచ్చారు. ఈ బందు కు జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని రకాల వ్యాపార సంస్థలు విద్యా సంస్థలు హొటల్స్ షాపింగ్ మాల్స్ సినిమా థియేటర్లు అందరూ స్వచ్ఛందంగా ఈ బందు కు సహకరించాలని హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు భారత సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు హిందు వాహిని సంపర్క్ ప్రాముఖ్ వేముల సంతోష్ లింగం పేట శ్రీనివాస్ అంకరి సుధాకర్ కిషోర్ సింగ్ సీపెల్లి రవీందర్ వీరబత్తిని అనిల్ కుమార్ పులి శ్రీధర్ ఎర్ర శీను నరేందర్ గోపాల్ కట్ట శివ తదితర హిందూ బంధువులు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని జగిత్యాల పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com